

# వృషాకపి

(వాసిష్ఠ)

రాత్రి రెండవజాము ముగించింది. మూడవ జాము ప్రవేశాన్ని తెలియచేస్తూ కోటలోని నగారా శబ్దం ప్రతిధ్వనించింది.

నిశ్శబ్ద వాతావరణంలో ఆ ధ్వని లోతుగా చొరబడి నభోమార్గంలో విలీనమైపోయింది.

హృదయాన్ని ద్రవింపజేసే పిల్లనగ్రోవి నాదం యమునా నదీ తీరంనుండి తరంగాయమానమై బయలుదేరింది.

కోటలోని పెంపుడు పక్షులు ఆ ధ్వనిని విని నిద్రమైకాన్ని వదిలి అలజడి చేస్తున్నాయి.

పర్యంకంలోనుండి గుభిలుమని లేచింది మహారాణి వృష్ణి. లేచి కిటికీని సమీపించింది. కిటికీ తెరను తొలగించి చూచింది.

ఆమె కంటికి కటిక చీకటి ప్రత్యక్షమయింది. కండ్లకు పొడుచుకొని యమునానదీతీరాన్ని చూడాలని ప్రయత్నించింది.

"మనసుతో చూడవే ప్రియతమా,
వెర్రినై పోతినే జగతిలో!"

వేణువు పలికింది. కమ్మని నాదంతో కలిసిన ఆ గీతిక వృష్ణి హృదయంలో నందనవనాన్ని సృష్టించింది.

"వెర్రినైపోతినే జగతిలో!" మరల ధ్వనించింది వేణువు. వృష్ణి హృదయ నందనవనంలో ప్రచండవాతం వీచింది. పుష్పించిన వృష్ణి హృదయ కుసుమం అల్లలాడిపోయింది.

మళ్ళా వేణువు పలికింది. వృష్ణి చెవులను శూన్యంలోనికి ఒప్పచెప్పి వింటూంది.

"ఎక్కడా లేదుపో రాదుపో !
నీదగు ప్రేమతో సాటిగా !"

వృష్ణి నిలువెల్లా కంపించింది. ఆమె స్తన మండలం కన్నీటి వెల్లువతో తడిసింది.

తిరుగ వేణువు శబ్దించింది.

"దానిలో నిస్పృహ లేదుగా !
వేగరా వేగరా ప్రియసఖీ !"

'అయ్యో! ఆహ్వానం! నా హృదయ వసంతుని ఆహ్వానం!' వృష్ణి మనస్సు తటపట కొట్టుకొంటూ ధ్వనించింది.

హెచ్చు స్థాయిలో "వేగరా...వేగరా....ప్రియసఖీ....!" వేణునాదం సుళ్ళు తిరిగింది. ఆ ధ్వనితో వెయ్యిపుష్పబాణాలు వృష్ణి హృదయంలో తగిలినట్లయింది.

'నా మహారాణీ! ఉండలేను! వస్తున్నా!' అని గొణిగింది వృష్ణి.

"వకుళా! వకుళా!" అని బిగ్గరగా పిలిచింది మహారాణి.

"ఆజ్ఞ ఇవ్వండి!" అని వకుళ ఎదురుగా వచ్చి నిలిచింది.

"అజ్ఞాత వేషాలంకరణ తయారుకావించు" అని ఆజ్ఞ.

"చిత్తం! మహారాణీ!" వకుళ అంతర్ధానమయింది.

* * * *

యమునా నదీతీరం. తీరంపైన ఎత్తయిన ఇసుక తిన్నెపై కూర్చున్నాడు ఒక ఆజాను బాహుడు. వానిది నిండు విగ్రహం.

అతడే వేణువును పూరిస్తున్నాడు. అంతఃపురంలోనుంచి ఆ నాదమే మహారాణి వృష్ణిని ఆకర్షించింది. ఆ నాదంలో ఎంతో ప్రభావం, ఎంతో హాయి.

అతడు తన ఎదురుగా వస్తున్న వ్యక్తిని చూచాడు. సంభ్రమాన్ని పొందలేదు. ఆ నడక అతనికి చిరపరిచితమైనదే. అతని ముఖంలో హాసం వెల్లివిరిసింది.

"రాధా! నా మురళిని నీవు మరిచిపోలేదు, కాదూ?" అని ప్రశ్న.

మహారాణి అవయవాలన్నీ ఆనందంతో కదిలాయి. ఆమె పాద మంజీరనాదం అతని హృదయంలోని కోర్కెల తీగను చిగిర్చింది.

ముసుగులోని వృష్ణి హృదయం పల్లవించింది.

"కృష్ణా! నన్ను 'రాధ' అని పిలవకేం? అది మన చిన్ననాటి స్నేహం పేరే సుమా! అది ఇప్పుడు అంతర్హితమైపోయింది" అంది బాధగా.

"....కాని, అది నా హృదయంలోనుంచి అంత క్షీణం కాలేదు."

"నిజమే కృష్ణా. నేను నీ హృదయంలోదాన్ని ప్రతిష్ఠితం చేసి పామరపాలనైపోయానోయ్!" అంది గద్గద కంఠంతో.

"నా హృదయ దేవతా! శోకించకు. నా రాధ నాలో నిండుగానే ఉంది. వృష్ణివైనా నీవు కురు రాజ్యానికి అధిష్ఠాత్రివి. రాధగా నా హృదయ సామ్రాజ్యలక్ష్మివి, మహారాణీ! ఏదీ ముఖ చంద్రుడు? ఈ పేద చకోరాన్ని కనికరించు."

"నీవు చాలా పెంకివాడవు, కృష్ణా!" అని మహారాణి ముసుగు తొలగించింది.

"రాధా! ఎంత హాయి! ఈ ప్రదేశమంతా నీ ముఖచంద్రుని కిరణరాజితో చల్లబడింది. ఇన్నాళ్ళ వియోగానంతరం చూడదగ్గదాన్ని చూచి నా హృదయ కువలయం వికసించింది. చూడు, యమున ఆమాయతో కాబోలు పొంగుతూంది."

"కృష్ణా! నీ స్తోత్రపాఠంతో నన్నెందుకోయి అవమానిస్తావు? నే నిప్పుడు పరసతిని. మరిచావా? చిన్నతనంలో నీవు నన్ను వెన్నని దొంగిలించినట్లు దొంగిలించావు. అంతలోనా? పిచ్చి చేతు! ఎంగిలి కూడ చేసేశావు. నీ వేణువు కూడ విచిత్రమైన గజదొంగవోయ్. అది తన నాదంతో విశ్వాన్నే దొంగిలిస్తుంది. నీ ముఖం కూడ టక్కులమారి దొంగవోయ్. అది అనంతమైన ప్రకృతినే దొంగిలించింది. కృష్ణా! నీవు అపాదమస్తకం దొంగవేనోయ్. నీవు చొరరాని జాగా అంటూ లేదు. చూడు, నీవు నా సర్వాంగాల్లోను చొరబడిపోయావు. నిన్ను ఏంచేయాలో తెలియడంలేదు. పోతుటీగ చొరరాని అంతఃపురంలోనికి నీ వేణునాదం చొరబడి ఎంతపని చేసిందయ్యా!"

# వృషాకపి

"శిక్షించు....దేవీ....శిక్షించు."

"కృష్ణా! నిన్నా శిక్షించడం? అది సాధ్యం కాదయ్యా. నీవుగాని శిక్షని అనుభవిస్తే నా సర్వేంద్రియాలూ స్తంభించిపోవా? పోనీ! నీకు నేను ఒకే ఒక శిక్షని విధిస్తా."

"ఆదేశించు, దేవీ!"

"ఓయి, వల్లదొంగా! నీవు ఇకమీద వేణువుని పూరించకు."

"నీవే నా వేణువుగా ఉన్నావు, రాధా! దాని ధ్వనిలో నీవు ఇమిడిపోయావు! దాన్ని నేను త్యాగం చేయలేను."

"కృష్ణా! ఆ వేణువుని పాతిపెట్టేయి" అంది కటువుగా.

"దాన్ని ఎప్పుడో నా హృదయంలోనే పాతిపెట్టేశాను."

"నీవు దొంగవోయి."

"ఆ బిరుదాన్ని లోకం నాకు ప్రసాదించింది. సంతోషపూర్వకంగా దాన్ని స్వీకరించాను."

*ఇది జయేతిహాసంలోని కథ. జయేతిహాసం ఋగ్వేద సాహిత్యంలోని ఇతివృత్తం. శ్రీ వ్యాసమహర్షి పాతికవేల గ్రంథంగా దీన్ని వ్రాశారు. దీన్ని ఆధారంగా ఉంచుకొని ఒక లక్ష పాతికవేల గ్రంథం 'మహాభారతం'గా రూపొందింది. ఆ మహా సముద్రంలో అసలు కథ అడుగంటి తేలిపోని కథలు బయటికి వచ్చాయి. పేర్లు కూడ మారిపోయాయి.*

*మహాభారత కథానాయకులందరూ ఋగ్వేదంలో మంత్ర ద్రష్టలై ప్రతిభావంతులైన మహర్షులై ఉన్నారు.*

"కృష్ణా! నీకు దయ లేదయ్యా. ఏ కన్యాత్వాన్ని నేను నీకు అర్పితం చేశానో దాన్ని భగవాన్ దుర్వాసుడు దోషరహితం చేశాడు. ఇప్పుడు నేను రాధను కాను...కృష్ణా. నేను వృష్ణిని. హాదాశి, సంసారానికి బలిఅయిన వృష్ణిని. నన్ను తలంచుకొని అపచారం చేయకు. నీ వేణు దండంతో నా వృ[illegible]ప్రతిని లేవనెత్తి దండించకు."

కృష్ణుడు మాయమాట్లా[illegible]. పరధ్యానంగా యమునా తరంగాలను చూస్తున్నాడు. పద్మదళాలవంటి వాని కనులు మంచువేళ తడిసిన తామర మొగ్గలవలె కన్పించాయి.

మహారాణి హృదయం ఆక్రోశించింది. వేదనతో ఊపిరి వదిలింది. చంటిపిల్లవాణ్ణి లాలించే విధంగా, వాని ముఖాన్ని తన ఉన్నత కుచకుంభాలపై అదుముకొంది. ఆమె కనులనుంచి వేడి కన్నీటి బిందువులు వాని శిరస్సును తడుపుతున్నాయి.

"కృష్ణా! నీవేం బాలుడవా? విజ్ఞాన సముద్రుడివి. మహామహులైన యోగివి. ఒకమాట విను. నా భర్త నీ రూపంతోనే నాకు కన్పిస్తున్నాడు. నా ప్రేమలో వెర్రివి....గమనించు..కృష్ణా, ఆచంద్రతారార్కం మన విచిత్రమైన ప్రణయం ఈ పృథ్విలో నిర్మల ప్రేమకి ఉదాహరణభూతంగా ఉండిపోతుంది. అది తురీయానందానికి ఉపమానంగా ఉంటుంది, కృష్ణా. లే. కండ్లు తుడుచుకో. తృప్తిగా నీ.... రాధని...ఆఖరుసారిగా సంభావించి పోవోయి!" అని ఊర్పుల మధ్య చెప్పింది మనోహర రూపిణి వృష్ణి.

గంభీర పురుషాకృతికి ఉదాహరణ పురుషుడైన ఆ పురుషోత్తముడు తన ప్రణయ సఖిని బిగి కౌగిలితో సంభావించాడు.

"కృష్ణా...మన...మన చిరంజీవి..!" అని కౌగిలిబంధంలోనే గొణిగింది వృష్ణి.

"రాధా! నీ రాజ్యంలోనే సురక్షితంగా ఉన్నాడు. ఇప్పుడేమో వాడు బాలసూర్యుడే, దేవీ! కాలగర్భంలో వాడు చండభానుడు కాగల సూచనలు ఉన్నాయి."

"ఎక్కడ?...కృష్ణా...ఎక్కడ?" ఆ ప్రశ్నలో ఆతురత ధ్వనిస్తోంది.

"మందార వనప్రాంతంలో. అతిరథుని ఇంట్లో" అన్నాడు కృష్ణుడు, వృష్ణి ముఖాన్ని చుంబిస్తూ.

నాల్గవ జాము ప్రారంభాన్ని సూచిస్తూ కోటలో నగారా ధ్వని వినవచ్చింది.

రాధా కృష్ణులు విడబడిపోయారు.

* * * *

మహారాణి వృష్ణి రాజమాత అయింది. ఆమె వయస్సులో యాభై శరత్తులు దొర్లిపోయాయి.

వయస్సులోను, రూపంలోను కూడ వృష్ణిదేవి వృద్ధత్వాన్ని పొందింది. సంవత్సరాలు దొర్లి

(తరువాయి 50 వ పేజీలో)

పోతున్నా జాతివజ్రం తన శోభను కోల్పోదు. అత్యుజ్జ్వలంగా జ్వలిస్తుంది. వృష్ణి కూడ ఉత్తమ స్త్రీరత్నం.

వృష్ణి యౌవనం కాలదేవుని ప్రభావానికి లొంగిపోలేదు. అది వరప్రభావంచే సదా ప్రౌఢం గానే ఉంది.

క్షత్ర పుత్రులు ( పాండవులు ) అరణ్య వాసం ముగించారు. అజ్ఞాతవాస నియమం కూడ నిర్విఘ్నంగా నెరవేరింది. ఉపప్లావ్యంలో మకాం వేశారు క్షత్రపుత్రులు. సంజయ రాయబారం ఫలహీనంగా ముగిసింది. భగవాన్ శ్రీకృష్ణుని రాయబారం కూడ విఫలమయింది.

రెండు పక్షాల్లోను సైనిక స్కంధావారాలు నెలకొల్పబడ్డాయి. కురుక్షేత్రభూములు రథ చక్రఘోషణలతోను, అశ్వపదఘట్టనలతోను, ఏనుగుల ఘీంకార ధ్వనులతోను కంపించి మారు మ్రోగుతున్నాయి.

రాజమాత వృష్ణి నల్లని మేలి ముసుగు వేసుకొని ఒంటరిగా బయలుదేరింది.

క్షత్రేయుల సైనిక స్కంధావారాన్ని దాటి వెళ్లడం సామాన్యమైన పనికాదు. సైనికులు నిద్రాశక్తులతో పహరా ఇస్తున్నారు. యాజ్ఞసేని ( ధృష్టద్యుమ్నుడు ) అప్రమత్తుడై పర్య వేక్షణ చేస్తున్నాడు.

వృష్ణి భయంతో వాణ్ణి చూచింది.

"ఎవరక్కడ? నిలబడు!" అజ్ఞాపించాడు యాజ్ఞసేని.

వృష్ణి, సర్వసేనాధిపతి ఆజ్ఞను పాటించింది. దగ్గరగా వచ్చాడు వాడు. నల్లని మేలి ముసుగుతో ఉన్న రాజమాతను పరికించాడు. 'ఎవరో శత్రు చారులు మన శిబిర రహస్యాల్ని ప్రచ్ఛన్న వేషంతో అరాతీస్తున్నారు' అని తనలో సందేహించాడు. సందేహంతోపాటు వాని పాటల శరీరం మరింత ఎరుపెక్కింది. కత్తిని ఝుళిపిస్తూ "ముసుగు తియ్యి! లేదంటే ఆ పని నేనే చేయవలసి ఉంటుంది" అన్నాడు కఠిన స్వరంతో.

## వృషాకపి

( 44 వ పేజీ తరువాయి)

"కుమారా!" అనే సంబోధన వాని కర్ణ కుహరాల్లో ధ్వనించింది.

యాజ్ఞసేని స్తంభించిపోయాడు. ఆ స్వరం వానికి చిరపరిచితం.

"మాతృశ్రీ పాదాలకి యాజ్ఞసేని అభివాదన చేస్తున్నాడు. నా అపరాధాన్ని క్షమించాలి. ఇంత రాత్రి...." అని వినయంగా చెప్పి కత్తిని ఒరలో దోపాడు.

"కుమారా! నీ జాగ్రత్తని మెచ్చుకొన్నాను. నేను ఒక ముఖ్యమైన పనిమీద వెళ్లాలి. నా రాకని సరళం చేస్తావని ఆశిస్తున్నాను."

"మీకు సహాయంగా నేనే రాగలను. ఆజ్ఞ దయచేయండి."

"వద్దు, కుమారా! సంచలన పరిస్థితి. నాకు ఎట్టి భయమూ ఉండదు. నేను ఒంటరి గానే వెళ్తాను."

"మాతా! శత్రువుల...." అని గొణిగాడు, యాజ్ఞసేని.

"శత్రువులందరూ నా బిడ్డలేకదా, నాయనా! స్వపర విభేదం నాకు వర్తించదు" అని చెప్పి మళ్లా ఏమో ఆలోచించి రాజమాత ఇలాఅంది:

"కుమారా! నీవు నాతో యమున వరకు రా."

"మహాప్రసాదం" అని యాజ్ఞసేని ఆమెను అనుసరించాడు.

"ఈ విషయాన్ని పరమ గోప్యంగా ఉంచు తానని కత్తిని ముట్టి ప్రమాణం చేయగలవా?"

"తప్పకుండా" అని ప్రమాణం కావించాడు.

ఇద్దరూ మౌనంగా నడిచి వెళ్తున్నారు. వెన్నెలలో బాట శుభ్రంగా కన్పిస్తూంది. శత్రు శిబిరాలకు చాలా దూరంలోనుంచి నిర్జనమైన మైదానాలమీదుగా దారితీశాడు యాజ్ఞసేని.

* * * *

రాజమాత శ్రమగమనంతో వృషాకపి(కర్ణుడు) ఆశ్రమాన్ని చేరుకొంది. ఆశ్రమం నిశ్శబ్దంగా ఉంది. వృషాకపి ఆశ్రమం సైనికులతో హడా విడిగా ఉంటుందని తలచింది, రాజమాత. ఆమె ఊహ అసత్యమై ఊరుకొంది.

ఆశ్రమ ముఖద్వారం వద్ద ఒక వీరుడు పొడవైన బాణా కర్రతో కన్పించాడు.

"ఎవరు మీరు? మిత్రులా, శత్రువులా?" అని ప్రశ్నించాడు, వాడు.

"శత్రుపక్షంలోని మిత్రుణ్ణి" అని స్వరాన్ని మార్చుకొని కటువుగానే చెప్పింది, రాజమాత. ఎంత మార్చుకొన్నా ఆ ధ్వని మనోహరంగానే ఉంది.

"ఏం పనిమీద వచ్చారు? ప్రభువులు ఇంకా మేల్కొనలేదు."

"నాకు దారి ఇయ్యి. నేనే అతణ్ణి లేపుతాను. నేను మహావిపత్తులో ఉన్నాను. నాకు అతని సహాయం అవసరం."

ద్వారపాలకుడు తటపటాయించాడు. వాని కేం చేయాలో తోచడం లేదు. ఆశ్రమ నియ మాలను వాడు ఉల్లంఘించలేదు. తన సహా యాన్ని అపేక్షించి వచ్చిన శత్రువునైనా లోనికి ప్రవేశపెట్టాలని వృషాకపి ఆజ్ఞ. ఆ మహా వీరునికి శత్రుమిత్ర భేదం లేదు. అతని సహాయం అన్నివేళలా అందరికీ దొరుకుతుంది.

"మీ చేతులో ఆయుధాలు లేవుకదా!" అని ప్రశ్నించాడు సందిగ్ధావస్థలో పడ్డ ద్వారపా లకుడు.

వృష్ణి తన మేలి ముసుగును తొలగించింది. ఉజ్జ్వలమైన ఆమె ముఖమండలం ద్వారపాల కుని కండ్లను గ్రుడ్డి చేసింది.

వాడు వినయంతో ఆమెని లోనికి పోనిచ్చాడు.

* * * *

అది విశాలమైన గది. గది గోడలకు వ్యాఘ్ర చర్మాలు కప్పి ఉన్నాయి. ఒక మూల పవిత్రమైన వేదిక. దాంట్లో అగ్ని ఇంకా ఆరిపోలేదు. మరొక చోట దారు విగ్రహం ఉంది. ఆ విగ్రహానికి లోహకవచం తొడగబడి ఉంది. విగ్రహం నడుమున ఖడ్గం వ్రేలాడుతున్నది. ప్రక్కనే వజ్రతాచులాంటి ఐదడుగుల ధనుస్సు భీకరంగా ఉంది. గది నేలమీద రత్నకంబళం పరిచి ఉంది. తూర్పు దిశగా ఒక ఉన్నతమైన అరుగు ఉంది. అరుగుమీద వ్యాఘ్రాసనం పరిచి ఉంది. దాని పైన కృష్ణాజినం ఉంది.

* * * *

ఆ ఆసనంపైన వృషాకపి వీరాసనం వేసుకొని కూర్చున్నాడు. కండ్లు ముకుళించే ఉన్నాయి. అతడు ధ్యానంలో ఉన్నాడో లేక నిద్రపోతున్నాడో కాని, అతని ఆకృతి గంభీరంగా కన్పడుతూంది.

రాజమాత ఆ మహావీరుని తదేకదీక్షతో

## పరివర్తన

అంబులపొదితో ఎదురయ్యాడు.

"ఎక్కడికి?" అన్నాడు గంగడు.

"దాడికి."

"ఎవరిమీదికి?"

"పోలీసులమీదికి."

"వద్దు."

"నా ఇష్టం."

*గంగ* డేం మాట్లాడలేదు. గంగడి కొడుకూ, మిగతా కోయవాళ్లూ యుద్ధానికి బయలు దేరారు. గంగడు చీకట్లోకి చూస్తూ ఊరు కొన్నాడు. కొద్ది క్షణాల తర్వాత పోలీసు కాల్పుల ధ్వనులు విన్పించాయి. గంగడొక ప్రక్కకు ఒత్తిగిలి పండుకొన్నాడు. ఒక గంట తర్వాత ఒక కోయదొర రొప్పుతూ ఆయాసంతో లగెత్తుకు వచ్చి, "నీ కొడుకు కాల్పుల్లో చచ్చాడు" అన్నాడు.

"పీడా వదిలింది" అన్నాడు గంగడు.

వచ్చిన వ్యక్తి చిరుకారి వెనక్కు తిరిగి పోయ్యాడు.

గంగడు బాణాలు తీసుకొన్నాడు. కాళికగుడి దగ్గరికి వెళ్లాడు. బలమైన బాణంతో గుండె మీద గీరుకొన్నాడు. బలబలా దోసెడునిండా రక్తం కారింది. దాన్ని కాళిక నెత్తిమీద పోశాడు. చివరిసారిగా మ్రొక్కాడు. గబగబా బయల్దేరి, నల్లచెరువు నీళ్లు కాసిని తాగి, అగాధమైన లోయల్లో నల్లకొండల్ని, చీకటిని చూస్తూ కన్ను మూశాడు......అక్కడే.

ఆఫీసర్లందరూ ధనంజయతో అన్నారు: "పులిని వదిలేసి పిల్లను పట్టుకొన్నావు. ఆ పులి ఎప్పుడైనా విజృంభించవచ్చు" అని. వాళ్లకింకా తెలీదు—ఆ మొనగాడు పులి శాశ్వతంగా ఈ లోకాన్ని వదిలిపోయిందని. ★

చూచింది. వాని మూర్తి తేజోవంతం. వాని ముఖం సూర్యబింబంలాగు దుర్నిరీక్ష్యంగా ఉంది. వాని కండ్లు అతివిశాలములు. వాని బాహు దండాల్లోని అంతస్సారం నిరుపమానం.

'ఒక కురురాజ్యమే కాదు, అశేషమైన పృథివి కూడ ఈ మహావీరుని ఎదుర్కోజాలదు' అని రాజమాత తలచింది. ఆ మాతృహృదయం సంతోష దుఃఖమిళితమైన భావపుటలచే కల్లోల మయింది.

"కుమారా!" అని ఆమె పిలిచింది.

వృషకపి కండ్లు తెరిచాడు. ఎదురుగా ఉజ్జ్వల రూపిణి—ఒక స్త్రీ విగ్రహం.

'ఈమె ఇంద్రపత్ని మహాతేజస్విని, ఇంద్రాణి! సందేహం లేదు' అని తలపోసి, ఆసనంనుండి క్రిందికి దిగి, నిలబడి, చేతులు జోడించి ఇలా అన్నాడు:

"అంబే! కర్ణనామకుడు, వృషకపి నమస్కరిస్తున్నాడు. ఏ నామం తమని పొంది భాగ్యవంతమయింది? ఏ దేశం తమ పవిత్ర పాద సంచారంచేత పవిత్రమయింది? ఎట్టి సేవచేసి తమ ఆశీర్వాదాన్ని పొంద గలుగుతానో చెప్పండి."

"కుమారా! నా బహుకాల వాంఛితం ఈనాడు సిద్ధించింది. నీ మధురాలాపంచే నా హృదయగత తాపం శమించింది. నీ సుందర ముఖారవింద దర్శనంచే నా సర్వేంద్రియాలూ ఆనందప్రఫుల్ల అయ్యాయి. ఒకమారు నిన్ను చూచాను. ఆ రోజు మొదలు మళ్ళా నిన్ను చూడాలని నా హృదయం తపించింది. తండ్రీ! ఏదీ నన్ను మరొకమారు 'అమ్మా!' అని పిలు. ఒకమారు పిలువుతోనే నా హృదయంలో వెయ్యి తామర పువ్వులు పూచాయి, నాయనా!" అంది రాజమాత. ఆమె కండ్లవెంట కన్నీరు ప్రవాహం కట్టింది.

"ఎప్పుడు తల్లీ, మీరు నన్ను చూచింది?"

"తటిత్ప్రభామిళితమైన ఆ నీ మేఘ గంభీర ధ్వని, లోకోత్తర మహావీరుని సవాలు చేసిన నీ భయంకర ధనుష్టంకారం, సమస్త రాజన్యలోకాన్ని ధిక్కరించే నీ ముఖనిర్గత వర్చస్సు, ఆ రోజు.... కుమారాస్త్ర సందర్శన సమయంలో....నేను చూచి, విని ఆనందించాను. బుభ్రాశ్వుని (అర్జునుని) వంటి మహావీరుని ఎదుర్కోడానికి తగిన అభిజాత్యం ఉండాలి. నీ నెవడవు? నీ వంశ మెట్టిది?, అని కృపాచార్యుడు అడిగినప్పుడు.... నాయనా!....నీ ముఖం క్రిందికి దిగజారి పోవడాన్ని...ఈ పాపాత్మురాలు వేదనతో చూచింది. ఆ వెంటనే స్వర్ణసింహాసనంనుంచి మత్తగజంవలె శరీరాన్ని వూగులాడించుకొంటూ—'ఇదే! మహావీర! నీ శిరస్సుని అంగరాజ్య మకుటంచే రాణింప చేసి, ఆచార్యులవారు కోరిన ఉత్తమమైన అభిజాత్యాన్ని ప్రసాదిస్తున్నాను' అనే ఘోషణని ఈ దీనురాలు విని ఆనంద బాష్పాలతో తడిసింది!"

"అమ్మా! పాపం మిమ్మల్ని అంటజాలదు. దీనత్వం మిమ్మల్ని దరిచేరలేదు. తల్లీ! ఏదో



వికసించిన కుసుమాలు

ఫోటో—ఈశ్వర్ చందర్ (రోహతక్)

భావం నా హృదయంలో ఉబికింది. దాంట్లో తాపం, తీపి....రెండూ కలిసి ఉన్నాయి. ఏదో శక్తి నన్ను మీ చరణ సన్నిధానానికి లాగుతూంది! ఏదో భయం అడ్డుతగులుతూంది! ఏ నామంతో మిమ్మల్ని పిలవాలో ఆదేశించండి."

"అయ్యో...కుమారా! ఏం చెప్పను? నన్ను 'అమ్మా' అని పిలు. నన్ను చనువుతో 'నీవు' అని సంబోధించు. నాయనా! నేను.....నీ.... అమ్మని!"

# వృషాకపి

" 'అమ్మ!' ఎంత తీయ్యైన పదం! ఆ పదం నా నోటంట రాతగిందేనా? ఈ నిర్భాగ్యునికి 'అమ్మ' ఉందా? నక్కల బారినుండి నను కాపాడారు ఒకానొక పుణ్యదంపతులు. ఒకమిత్రుడు నన్ను మూర్ధాభిషిక్తుణ్ణి చేసి గౌరవ జీవనాన్ని ప్రసాదించాడు. ఇంకొకడు గురుస్థానం వహించి నన్ను శస్త్రాస్త్ర నిపుణునిగా చేసి ఉద్ధరించాడు. లోలోపల అణగి ఉన్న ఏదో ఒక అజ్ఞాతశక్తి నాకు పూర్ణప్రజ్ఞని కలిగించి సంభావించింది. ఈవిధంగా...తల్లీ...నేను పరభాగ్యోప జీవిని. 'అమ్మా' అని పిలిచే భాగ్యం నాకు ఉందంటే నమ్మలేకున్నాను."

"ఉంది...తండ్రీ...ఉంది! నీకు అమ్మ ఉంది."

"అమ్మా....అమ్మా....అమ్మా....!"

"ఆఁ! నాయనా! నా తండ్రీ!ఇదిగో ఉన్నాను."

"ఉండమ్మా! నన్ను బిగ్గరగా ఈ అనంతాన్ని దాటి వెళ్ళేటట్లుగా 'అమ్మా, అమ్మా' అని పిలుచుకోనీ. ఆ పవిత్రనాదంచే నా శరీరంలోని ప్రతి అణువూ పూరించనీ. ఇప్పుడిప్పుడే బంగారుతూ చిన్ని చేతులతో సుధాఘటోపమములైన స్తనాలను బురుడుతూ పాలు త్రాగుతున్నట్లు భావప్రపంచంలో నన్ను తియ్యని కలలను కననీ."

"బిడ్డా! నా కిప్పుడు యాభై శరత్తులు దాటాయి. వాటిలో ఇరవై సంవత్సరాలు సరళంగాను, నిర్మలంగాను మాతా పితల సన్నిధానంలోను, భగినీ భ్రాతల సాహచర్యంలోను వినోదంగా గడిచిపోయాయి. నీవుగా పెరిగి స్ఫుటంగా వికసించిన పుష్పంలో మకరందం పుట్టినట్లు నాలో ప్రేమోదయమయింది. మకరందం పుట్టగానే మధుకరుని ప్రవేశం సహజమేకదా? అలాగే, నా యవ్వన మకరందాన్ని ఆస్వాదించడానికి మధుకరుడు తటస్థించాడు. కుమారా! దాన్నే విధి అని నేను వ్యాఖ్యానించుకొన్నాను. ఆ విధి విలాసం మాలో అమరప్రేమని చిలకరించి, మమ్మల్ని ఆడించి, ఆనందించింది. ఆ విలాసంలో మేము సర్వాన్ని విస్మరించి, ఆనంద డోలికల్లో వూగాము. మా శరీరాలు వేరన్న భావం మాలో లుప్తమైపోయింది. ఆ ప్రేమ ఫలమే....నాయనా...నీవు! నీ బింబం నా గర్భంలో పడినదే తడవు...."

"అమ్మా! మరి చెప్పవద్దు. ఆ తరువాత జరిగినదాన్ని నేను వూహించుకొన్నాను. తల్లీ! నీ కన్యాత్వాన్ని భంగం చేసిన ఆ దుర్మార్గుని పేరు నా చెవిలో వేయవద్దు. శాంతంగా సాగుతున్న నా జీవితంలో ప్రతీకారవాంఛని లేపకు. ఎలాంటి సందర్భంలోనూ తల్లీ...తల్లీమ! నీపైన నా గౌరవం ఏనాడు కూడ దూషితం కానేరదు."

"కుమారా! నా కన్యాత్వం భంగం కాలేదోయి. అది భగవాన్ దుర్వాసుని వరప్రభావంతో ఈనాటికీ సురక్షితంగానే ఉంది. నీ తండ్రిని దూషించకు. అతడు అమృతసిద్ధిని పొందిన మహాయోగపురుషుడు. కౌమారదశలో తప్పటడుగు వేసినా, నీ తండ్రి నన్ను అన్నివిధాలా ఉద్ధరించాడు. నాకు నిత్యయవ్వనం ప్రసాదించిన మహాత్ముడే, నీ తండ్రి!"

"అమ్మా! నా బుద్ధి భ్రమిస్తూంది. ఇంకా వివరంగా చెప్పమ్మా."

"చెప్పడానికే వచ్చాను. విజ్ఞానవేత్తలలో శ్రేష్ఠుడైన అంబరీషుడును ( ధర్మరాజు ), శత్రు

# రాజమండ్రి సాహిత్య సభలు

( 8 వ పేజీ తరువాయి)

వాలి. కేవలం ఉత్తమ కావ్యం చాలదు. కాలక్షేపానికి అవసరమైన రచనలూ కావాలి. దేనికైనా విలువ మన దృష్టినిబట్టే. అంతస్థులవారీ సాహిత్యం అవసరం. దేవుడే మానవుడైతే ఎంత బాగుంటుంది అన్నంతవరకు మానవత్వం ఉండాలి" అన్నారు ఆమె.

కుమారి కె. వి. ఎస్. అచ్యుతవల్లి చిన్న కథకు రాంధ్రదను పెద్దలు ఆశీర్వదించాలేగాని అసూయ పడరాదన్నారు.

సాయంకాలం నాటక సాహిత్యసభకు అధ్యక్షత వహించిన మద్యనిషేధ శాఖ మంత్రి శ్రీ ఎస్. ఆర్. అప్పారావు వెయ్యేండ్ల నాటక చరిత్రను వివరించి, ప్రతి పట్టణంలోను ఆరుబయలు నాటకశాల అవసరమన్నారు.

శ్రీ బందా కనకలింగేశ్వరరావు ప్రసంగిస్తూ, నటునికి, ప్రేక్షకునికి, నాటక రచయితకు అవినాభావసంబంధం ఉందని, ఈ మూడూ సరిగా ఉన్నప్పుడే నాటకం రాణిస్తుందన్నారు. శ్రీ పోతుకూచి సాంబశివరావు రంగస్థలాన్ని బట్టి నాటకం రచించాలని చేసిన సూచన పలువురికి వింతగానే తోచింది.

మూడవనాటి ఉదయం జరిగిన 'సాహిత్య విమర్శ' సమావేశం కేంద్ర మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రారంభోపన్యాసంతో శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ అధ్యక్ష వాక్యాలతో ఎంతో చక్కగా ప్రారంభమయినా, పలువురు ప్రసంగించినా ఎవరికి వారు ఏవో మాట్లాడి వచ్చే అనిపించింది. కొందరిని అధ్యక్షులు "మీ వక్తవ్యం మీరు చెప్పండి. ముందువారిపై విమర్శ వద్దు" అని హెచ్చరించవలసి వచ్చింది కూడా.

శ్రీ గోపాలరెడ్డి అర్ధనిమీలిత నేత్రాలతో, ఆకసం చూస్తూ ఎంతో భావుకతతో ప్రసంగించిన గంటసేపూ రెడ్డిరాజుల ఆస్థానంలాగ కనిపించింది. శ్రీ రెడ్డి రాగానే రచయితల నందరినీ శ్రీ అద్దేపల్లి నాగేశ్వరరావు పరిచయం చేసినప్పుడు, శ్రీ కె. సుబ్బరామప్ప తెలుగు కన్నడ లిపుల ఏకీకరణ అవసరమని సూచించగా, "దేవనాగరిలిపినే ఎందుకు అంగీకరముకోరాదు?" అన్న ఎదురు ప్రశ్న ఎంతో సబబనిపించింది.

ఈ సందర్భంలోనే ప్రత్యేక సంచిక ఆవిష్కరణ, 'సాహితి మంజీర' అనే మహిళా పత్రిక ఆవిష్కరణ జరిగాయి.

మధ్యాహ్న సమావేశంలో పలువురు స్వీయ కవితలు చదివించారు.

సాయంకాలం జరిగిన సాంస్కృతిక చారిత్రక వైజ్ఞానిక మహాసభకు సుప్రసిద్ధ చరిత్రకారులు శ్రీ ఓరుగంటి రామచంద్రయ్య అధ్యక్షత వహించారు. "గతం వర్తమానంతో చేస్తున్న సంభాషణ చరిత్ర. నిజమైన చరిత్రకారుడు కావాలంటే శీలవంతుడు కావాలి" అన్న మాటలు మంతవ్యాలు.

శ్రీ బి. వి. నరసింహారావు ఆడగొంతుకతో "ఎవడే వాడు చైనావాడు! ఎందుకు మనపై దండెత్తాడు?" మొదలయిన గేయాలు పాడి సభికులను నవ్వించారు.

శ్రీ కె. సుబ్బరామప్ప నన్నయ భారతానికి, పంపకవి కన్నడ భారతానికి గల సాదృశ్యం చూపడం కొత్తకాకపోయినా, రాజమహేంద్రవరంలో చూపడం మెచ్చదగిందే. ఆంధ్ర సంస్కృతిని తీర్చిదిద్దడం రచయితల కర్తవ్యమని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య చేసిన హెచ్చరిక గుర్తుపెట్టుకోవలసిందే.

మూన్నాళ్ళూ రాత్రి నృత్య నాటక ప్రదర్శనాలు జరిగాయి. ప్రతినిధులకు, ఇతరులకు భోజన వసతిసౌకర్యాలు ప్రశంసార్హంగా జరిగాయి. మహాసభ చేసిన తీర్మానంలో చైనా దురాక్రమణను రచయితలు ప్రతిఘటించాలనే సమసామయిక నిర్ణయంకాక ముఖ్యమైనది రచయితల సహకార సంస్థ పటిష్ఠమైనది ఏర్పడాలన్నది.

హైదరాబాద్‌లో 1960 మేనెలలో జరిగిన ప్రథమ మహాసభ తర్వాత కలిగిన పరిణామాలను తీరికగా చర్చించడానికి అవకాశం లేకపోవడానికి కారణం ఈ ద్వితీయ మహాసభ ఆత్యయిక పరిస్థితి కోసం ఆదరా బాదరాగా ఏర్పాటు కావడమే ననుకుంటాను. అయినప్పుడు పూర్వపు ఆశయాలు, తీర్మానాలు ఇంకా మిగిలే ఉండడం సహజం. ఏమైనా, ఈ రాజమహేంద్రవర సభ రచయితలను ఒక్క అడుగు — ముఖ్యంగా రచయిత్రుల పుణ్యాన ఒక్క అడుగు—ముందుకు నడిపించిందనే అంటాను.

—రామచంద్ర

భయంకరుడైన భయమానుడును(భీమసేనుడు), మహాధని, బుద్ధ్యాత్ముడును నీ భ్రాతలే, నాయనా. నా సవతి కుమారులు నరాధన్ (నకులుడు), సహదేవులు కూడ నీ తమ్ముళ్ళే, తండ్రీ."

"అమ్మా! తెలిసింది. నీవు రాజమాత వృష్ణి దేవివని గ్రహించాను. అమ్మా! నీ విప్పుడు చెప్పిన ఒక్కొక్క వాక్యం నా తలపై అశనిపాతె పడింది. రేపటి దినం కురుక్షేత్రంలో భయంకరమైన యుద్ధం ప్రారంభమవుతుందమ్మా. దాంట్లో నా శస్త్రం నా భ్రాతలపై వినియోగించవలసిన దుర్గతి నాకు పట్టింది. అమ్మా! ఈ నిర్భాగ్యుణ్ణి ప్రాణంతో ఎందుకు త్యజించావు? ఇలాంటి సంకట స్థితిని నాకేల తెచ్చిపెట్టావు? ఈ క్లిష్ట పరిస్థితిలో నన్ను వేధించడానికా, తల్లీ, వచ్చావు? భగవాన్ కృష్ణుడు కూడ క్షాత్రేయుల పక్షంలో యుద్ధరంగానికి రాబోతున్నాడని విన్నాను!"

"అతడే...నాయనా...నీ తండ్రి!"

ఆమాట విన్నాడు వృషాకపి. వాని శరీరం కంపించింది, భయంచేతనా? కాదు. నానిలో జుగుప్స అవహించింది.

"అమ్మా! నా తండ్రి భగవత్స్వరూపుడే కాగాక! కాని అతడు ధూర్తుడనే నా భావం. యుద్ధరంగంలో నా ప్రతాపాన్ని నా తండ్రికి చూపిస్తాను. వృషాకపి అప్రతిహతమైన రథానికి ఆ ధూర్తుని తల ఒగ్గేటట్లు చేస్తాను. ఏ ధూర్తునివల్ల నేను నా తల్లి అంకంలోనుంచి వేరుచేయబడ్డానో, ఆ ధూర్తునికి యుద్ధ రంగంలో గుణపాఠం నేర్పుతాను. తల్లీ! నీవు వీరమాతవు. ఈ నీ అజ్ఞాత పుత్రునిచే నీ వీరమాతృత్వం ఆచంద్రతారార్కం వెలిగేటట్లు చేస్తాను" అన్నాడు ఆవేశంతో.

రాజమాత హృదయంలో సంతోషదుఃఖాలు రెండూ కట్టలు తెగి పారాయి. ఆమె తన కుమారుని దగ్గరగా తీసుకొని ఆలింగనం చేసుకొంది. ఆమె వాని శిరస్సును ఆఘ్రాణించి, అశ్రుసిక్త నయనాలతో ఇలాఅంది:

"కుమారా! నీ ప్రతాపం నన్ను నభోమండలానికి ఎత్తివేసింది. తండ్రీ! నీ తండ్రిపై నీకున్న వైరం నన్ను పాతాళానికి క్రుంగదీసింది. నీ తమ్ములనైనా కనికరించు. వారు నీ తల్లి రక్తాన్ని పంచుకొని నీకు దాయాదులయ్యారు. నాతో క్షాత్రేయుల శిబిరానికి రా. నిన్ను అంబరీషునికి తెలియచేస్తాను. నీ తమ్ములు నీ అడుగుజాడల్లో నడుస్తారు. నీవు సమ్రాట్ పదవిని అలంకరించు. దుర్యోణుడు నీ పాదాక్రాంతుడౌతాడు. జనక్షయం ఉండదు. ఒక రక్త బిందువు కూడ చిందకుండా బహుకాలంగా రగుతున్న ఈ దాయాదికలహం అంతరించి పోతుంది. శాంతిని కాంక్షించి ఐనా నా మాటని మన్నించు కుమారా! నీ తల్లి, నిన్ను ప్రార్థిస్తూంది!"

"అమ్మా! నీవు పిలవు. నీకు రాజనీతి తెలియదు. నా తండ్రి అని అంటున్నావే, ఆ ధూర్తుడే సంధిని చెడగొట్టేశాడు. నిండు సభలో దుర్యోణుని ముందర ఏవేవో నీతులు చెప్పాడే కాని, అసలు విషయాన్ని బహిరంగ పరచలేకపోయాడు. ఆ రహస్యాన్ని సభలో ఉద్ఘాటించడానికి అతని అభిమానం కాబోలు అడ్డు తగిలింది. రాజ్యకాంక్షనుంచి దుర్యోణుని మళ్ళించడం సాధ్యంకాని పని. నన్ను పరిగ్రహించడానికి వాని ఉద్దేశ్యం రాజ్యకాంక్షే. వానిచేతనే నేను మనిషినై బ్రతుకుతున్నాను. నన్ను వాడు పూర్తిగా నమ్మి ఉన్నాడు. వాని ఉప్పు తిన్నాను. వాణ్ణి సింహాసనంపై కూర్చోపెడతానని ప్రతిజ్ఞ చేశాను. అగ్నిని ప్రజ్వలింపచేసి బాసట ఇచ్చి మిత్రుణ్ణయ్యాను. తల్లీ! నా ధర్మంలోంచి నేను తప్పుకోలేను. అట్లు నీవు ప్రోత్సహించనూ కూడదు. అమ్మా! నన్ను ఏనాడో పారేశావు! మళ్ళా ఎందుకు చేరదీస్తావు? మరొక రహస్యం చెప్తా విను. నాలో ఏదో దివ్యవాణి చెబుతూంది. విను, తల్లీ! ఈ మహాసమరంలో జయమేమో అంబరీషునిదే. నీవు విశ్వసించు. నీవు పారవేసిన వృషాకపి శాశ్వతంగా యుద్ధమాత అంకంలో శయనిస్తాడు. ఈమాట నీ హృదయంలో ఉంచుకో. నాతమ్ములపై నా శస్త్రం నిర్ప్రాణంగానే ఉంటుంది. మాతృమూర్తివి, నీ ముఖాన్ని చూచి నేను ఈ రోజున ధన్యుణ్ణయ్యాను. నీ బిడ్డణ్ణి నీ పరిష్వంగ భాగ్యుణ్ణిగా గౌరవించి వెళ్ళిపోఅమ్మా!"అని కంటి వెంట తడిపెట్టాడా మహావీరుడు.

"బిడ్డా! అంతేనా? నీది తుది నిర్ణయమేనా? మరి ఆలోచించవా?" అంది గద్గద కంఠంతో, రాజమాత.

వృషాకపి మౌనంగా కొన్ని నిమిషాలు గడిపాడు. గట్టిగా ఊపిరి వదిలి ఇలా అన్నాడు: "అమ్మా! నేను ధర్మపాశబద్ధుణ్ణి. కాబట్టి అమ్మా... యుద్ధమే శరణ్యం. వేరే విధానం లేదు."

"నాయనా! ఒకే ఒక మాట. అంబరీషునికి ఈ విషయం చెప్పదునా? అలా చేస్తే దాని పరిణామం ఎలాగుంటుంది?"

"వద్దమ్మా, వద్దు. అది భయంకరంగా పరిణమిస్తుంది. నా మూలంగా నా తమ్ముళ్ళంతా అరణ్యాలు పట్టిపోవలసి వస్తుంది. కారణం ఏమంటావా? విను. నేను ఈ రాజ్యాన్ని దుర్యోణుని వశం చేయక తప్పదు. అంబరీషుడు దానికి సమ్మతిస్తాడే కాని, ప్రతిఘటించడు. దాంట్లోంచి అనేక చిక్కులు సంభవిస్తాయి. అమ్మా! నేను బ్రతికి ఉండగా ఈ రహస్యాన్ని వెల్లడి చేయవద్దు. అదిగో కుక్కుటధ్వని! నా సేవకుడు నీకు సహాయంగా వస్తాడు. వెళ్ళు, తల్లీ, వెళ్ళు!" అని వృషాకపి సాష్టాంగంగా ఆమె పాదాలపై పడిపోయాడు.

రాజమాత, వృషాకపిని లేవనెత్తి గాఢంగా కౌగిలించుకొంది. కన్నీరు జార్చింది.

రాజమాత వృష్ణి ఆశ్రమం వదిలి వెళ్ళిపోయింది! ★



'ఏకోదరులం మేము!'

ఫోటో—కె. సీతారామన్ (తిరుప్పూరు)